# మంత్రి హరీశ్‌రావు సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



కోటపల్లి : మండల కేంద్రం నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



చెన్నూర్ రూరల్ : మాజీ సర్పంచ్ చెవ్వ సువర్ణ ఆధ్వర్యంలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

జైపూర్, అక్టోబర్ 7: చెన్నూర్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం పాటు, 50 పడకల దవాఖాన ప్రారంభం, అనంతరం చెన్నూర్ ప్రగతి మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు జైపూర్ మండలం నుంచి 90 బస్సుల ద్వారా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, జడ్పీటీసీ మేడి సునీత, ఎంపీపీ గోదారి రమాదేవి, వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ గుండు తిరుపతి, సీనియర్ నాయకులు రిక్కుల మధూకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్నె సమ్మయ్య, వివిధ గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

**భీమారంలో..**

భీమారం, అక్టోబర్ 7 : భీమారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు చెన్నూర్‌లో మంత్రి హరీశ్‌రావు రోడ్ షోకు తరలివెళ్లారు. మండల వ్యాప్తంగా 3500 వందల మంది తరలివెళ్లారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తమరెడ్డి డప్పు చప్పుళ్లతో, డీజేలతో సభకు ప్రజలను తరలించారు. గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమానికి తరలివెళ్లారు.

**కోటపల్లి నుంచి..**

కోటపల్లి, అక్టోబర్ 7 : చెన్నూర్ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు రోడ్ షోకు ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పిలుపు మేరకు కోటపల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కోటపల్లి మండలం నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసుకొని మండల వాసులు హరీశ్ సభకు హాజరయ్యారు.

**మందమర్రి నుంచి..**

మందమర్రి, అక్టోబర్ 7: చెన్నూర్‌లో నిర్వహించిన మంత్రి హరీశ్‌రావు నిర్వహించిన రోడ్ షో, బహిరంగ సభకు మందమర్రి మండలం, మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల పరిధిలోని గ్రామాలతో పాటు, మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల నుంచి ప్రజలను తరలించేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ప్రత్యేక వాహనాలతో పాటు సొంత వాహనాల్లో వందలాది సంఖ్యలో తరలి వెళ్లారు. రెండు రోజులుగా గ్రామాల్లో, పట్టణంలోని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను సభకు ఆహ్వానించారు.



జైపూర్ : రైతు వేదిక నుంచి బయలుదేరుతున్న బస్సులు

**చెన్నూర్ మండలంలో..**

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 7: చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి ఆధ్వర్యంలో చెన్నూర్ నిర్వహించే మంత్రి హరీశ్‌రావు బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్ర రాకేశ్ గౌడ్, అన్నల మానస, అయిత పార్వతి, మాడ సుమలత, మడక స్వప్న, కుక్కడపు నరేందర్, చెడెంక పున్నం, రత్న మంజుల తిరుపతి రెడ్డి, పాగె రాజమల్లు, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, నాయకులు అయిత సురేశ్ రెడ్డి, తాళ్లపెల్లి కిరణ్, మాడ మాధవరెడ్డి, అన్నల తిరుపతి, చెరుకు తిరుపతి రెడ్డి, బండారి సత్య నారాయణ, మాజీ సర్పంచ్ చెవ్వ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



మందమర్రి : చెన్నూర్‌కు తరలి వెళ్తున్న మహిళా నాయకులు, కార్యకర్తలు



భీమారం : ర్యాలీ తీస్తున్న రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తమరెడ్డి, కార్యకర్తలు

## తాళ్ల పేటలో బతుకమ్మ చీరెల పంపిణీ



తాళ్ల పేటలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

దండేపల్లి, అక్టోబర్7 : దండేపల్లి మండలంలోని తాళ్లపేట జీపీ కార్యాలయంలో శనివారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్సెంగ కళావతి, ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీహర్ష కళాశాలలో ఫ్రెషర్స్ డే హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

హాజీపూర్, అక్టోబర్ 7 : మండలంలోని హాజీపూర్ గ్రామ శివారులోని మంచిర్యాల గార్డెన్‌లో శ్రీహర్ష డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలను శనివారం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ పల్లె భూమేశ్ మాట్లాడుతూ లక్ష్యాలను ఎంచుకొని సాధించేవరకూ పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాల్లో 18 మంది కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోటు మనోహర్ రెడ్డి, వైస్ ప్రిన్స్‌పాల్ అనితా ఠాకూర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సేవా సమితి శిక్షణతో పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం



సింగరేణి సేవా సమితి శిక్షణతో పోలీస్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సన్మానించిన శ్రీరాంపూర్ జీఎం

శ్రీరాంపూర్, ఆక్టోబర్ 7 : శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన 23 మంది యువకులను శనివారం సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం సంజీవరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా సింగరేణి వ్యాప్తంగా పోలీస్ ఉద్యోగాల ఎంపికకు యవతకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో 197 మంది యువతీ, యువకులకు శిక్షణ ఇచ్చామనానరు. ఇందులో 146 దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఫైనల్ రాత పరీక్షల్లో 23 మంది ఉద్యోగాలు సాధించగా ఇందులో ఆరుగురు మహిళలు, 11 మంది యువకులున్నారని చెప్పారు. కంపెనీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, ఎస్‌స్వోటూజీఎం రఘుకుమార్, డీవైజీఎం రాజేశ్వర్‌రావు, ఏజీఎం మురళీధర్, డీవైజీఎం చిరంజీవులు, సీనియర్ పీవో కాంతారావు, శిక్షకులు సత్యనారాయణ, సురేందర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 7 : పట్టణంలోని కాలేజ్‌రోడ్‌లో గల ది హ్యాపీ స్కాలర్ స్కూల్‌లో ఐడీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో 'వ్యక్తిగత పరిశుభ్రత – పరిసరాల పరిశుభ్రత' అంశంపై శని వారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలకు వ్యక్తిగత శుభ్రతకు కిట్‌తోపాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ మేనేజర్ వేణు, పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ విక్రంరావు, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్మన్లు



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్లు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 7: రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు మంచిర్యాల నియోజకవర్గంలోని 3 మున్సిపాలిటీల చైర్మన్లు శనివారం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పడ్డనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, 33/11కేవీ సబ్‌స్టేషన్‌ల శంకుస్థాపనల కోసం హాజీపూర్ మండలం దొనబండకు వచ్చిన మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలుచేకూరే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభించడం తమకెంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

## మంత్రికి వినతుల వెల్లువ

హాజీపూర్, అక్టోబర్ 7 : మండలంలో పలు అభివృద్ధి పనుల భూమి పూజకు వచ్చిన మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు పలువురు ఉద్యోగులు వినతి పత్రాలను అందజేశారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల (టీఎన్జీవో) సంఘం జిల్లా గడియారం శ్రీహరి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలైన 5 శాతం ఐఆర్ పైన పునరాలోచించి, ముఖ్యమంత్రితో మాట్లాడి 20 శాతం ఐఆర్ ఇచ్చే విధంగా చూడాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను ఇప్పించాలని మంత్రిని కోరారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులకు రూ.9,500 వేతనం అమలు చేస్తూ జీవో నంబర్ 51ని విడుదల చేసినందుకు మంత్రి హరీశ్‌రావుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాత వారిని మల్టీపర్పస్ నుంచి మినహాయించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. 300 మంది ఓసీఎస్ కాంట్రాక్టు ఫార్మసిస్టు ఉద్యోగులను తొలగించకుండా ఖాళీలను భర్తీ చేసి న్యాయం చేయాలని కోరుతూ ఫార్మసిస్టులు వినతి పత్రం అందజేశారు. 16 సంవత్సరాలుగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులకు పే స్కేలు ఇవ్వాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందించారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల వినతి

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 7 : తలసేమియా, సికిల్‌సెల్, సికిల్‌తాల్ వ్యాధిగ్రస్తుల సమస్యలను తీర్చాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు వినతి పత్రాన్ని అందించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, సొసైటీ నాయకులు రామటంకి సాయికుమార్, కొత్తపల్లి సమ్మయ్య, లింగమూర్తి, గుండా మహేందర్, సుధాకర్, కొండ మహేశ్, గంగజల, లీల, మంగ, వెంకటి, శ్రీనివాస్, వ్యాధిగ్రస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం



ప్రవీణ్‌కు పూలమొక్క అందజేస్తున్న నాయకులు

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 7: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్‌కుమార్‌ను సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ కుమార్‌కు పూల మొక్కను అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నెలబోయిన కుమార్, కార్యదర్శులు కంబాల నాగయ్య, రాజేంద్రప్రసాద్, చీఫ్ ఆర్గనైజర్ చెన్నూరి శ్రీనివాస్, కోశాధికారి చేరిపల్లి సురేశ్, అన్ని గనుల పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించని దుకాణాలకు తాళం

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 7: పెద్దమొత్తంలో ఆస్తిపన్ను చెల్లించని కారణంగా ఐదు దుకాణాలకు మున్సిపల్ అధికారులు తాళం వేశారు. మంచిర్యాల స్టేషన్‌రోడ్‌లోని మసీదు కమిటీకి చెందిన ఐదు దుకాణాలకు సంబంధించి రూ. 2.50 లక్షల ఆస్తిపన్ను బకాయి ఉంది. చెప్పినా స్పందన లేకపోవడంతో శనివారం మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో యూడీఆర్ఐ మజార్, బిల్ కలెక్టర్లు వెళ్లి దుకాణాలకు తాళాలు వేశారు. ్న మసీదు కమిటీ నాయకులు వారం రోజులు గడువు ఇవ్వాలని కోరగా అందుకు అంగీకరించిన అధికారులు తిరిగి తాళాలు అప్పగించారు.